# శిథిలాలయం

యం. ఉమామహేశ్వరరావు

ఆ వూళ్ళో అడుగు పెడుతూనే ఒకసారి చుట్టూ చూశాడు సారథి. ఇరవై సంవత్సరాలకీ, ఇప్పటికీ ఏమీ మార్పు కనిపించలేదు. కాగా ఇరవై ఏళ్ళలోనూ ఆ వూరు సాధించిన ప్రగతి 'కరంటు' మాత్రమే.

కొన్ని పల్లెలు శతాబ్దాలు గడిచినా మారలేవు. పల్లెలు బాగుంటేనే దేశం క్షేమంగా ఉంటుందని ఉపన్యాసాలిచ్చే పెద్దమనుషులు, నాయకులూ, నిర్లిప్తతగా వూరుకునే జనం, ఎలా ఉంటే ఏం పోతుందిలే అనుకునే అధికార్ల నిరాదరణతో పల్లెల్ని ఎప్పుడు ఎదగని స్నాది సత్యం. ఇరవై ఏళ్ళ క్రిందట తను ఆడుతూ, పాడుతూ పెరిగిన వూరు అది.

సారథి తొడుక్కున్న పేంటూ, షర్టూ వంక చూసి వూళ్ళో వాళ్ళు ఒకళ్ళిద్దరు దగ్గరకు చేరారు.

"ఎవరింటికి బాబూ?"

ఎవరింటికని చెప్తాడు? తన కెవరున్నారిక్కడ? పుట్టి పెరిగిన ఆ వూరి మీద అభిమానం తోనే చూద్దామంటే ఎన్నో ఏళ్ళ తర్వాత చూడ్డానికి వచ్చాడు. వీలైతే సాయంత్రం వరకూ ఉండి వెళ్ళొచ్చునుగదా అని వచ్చాడు. అతని మౌనాన్ని చూసి వాళ్ళిద్దరూ అక్కణ్ణించి కదిలి వెళ్ళిపోయారు.

దూరంగా పంచాయతీ దిమ్మలాంటి అరుగు కనిపించింది. ఈ వూళ్ళో పంచాయతీ వచ్చిందని తనకు తెలీదు. తీరా అక్కడకు చేరి గచ్చు మీద కూర్చున్నాడో లేదో, అంతవరకూ సారథి ప్రతి కదలికా విచిత్రంగా పరిశీలిస్తున్న ఒక యాభై సంవత్సరాల వ్యక్తి అతని దగ్గరగా వచ్చాడు.

పల్లెల్లోని జనానికి సాధారణంగా పలకరింపులు ఎక్కువగా ఉంటాయి. ఒకర్నొకళ్ళు పలకరించుకుంటూ, కలిసి మెలిసి మసిలే తత్వం ఎక్కువగా ఉంటుంది. సాధారణంగా పనీ పాటా లేని జనం వీధుల్లో తిరుగుతూనో, ఎక్కడో ఒక దగ్గర చతికిలబడి కబుర్లు చెప్పుకుంటూనో ఉంటుంటాం. ఆ కబుర్లలో పంటింటి కూరల నుంచి దేశ రాజకీయాల దాకా వచ్చిపోతుంటాయి.

"మీరు రాయుడి గారి అబ్బాయి కదూ!?"

ఉలిక్కిపడి ఎదురుగా చూశాడు సారథి. అతన్ని చూస్తుంటే, మరీ అంత దగ్గరగా చూస్తున్నకొద్దీ ఏవేవో గుర్తులు స్పష్టంగా కనిపించాయి.

అవునన్నట్లు తలూపాడు సారథి.

అతని ముఖం సంతోషంతో పొంగింది. సారథి ఆ గచ్చుమీద సర్దుకుంటూ కూర్చున్నాడు. అరుగు కింద భాగాన్ని పరికిస్తున్నాడు.




"నన్ను మీరు మరిచిపోయుంటారు బాబూ! నేను సాంబణ్ణి. మీ పాలేరు సాంబన్నే. అప్పుడు మీరింత వాళ్ళు. పలువుకునే రోజుల్లో ఎప్పుడో చూసేను."

అప్పుడు గుర్తొచ్చింది సారథికి.

అవును. సాంబడు నిజంగానే సాంబడే.

"బావున్నావా?" అన్నాడు సారథి.

"ఆ! ఒకటే బాధ? యింటిగ రంగుండి బతుకు!" నిర్లిప్తతగా చేతులూ కాళ్ళూ చూసుకుంటూ అన్నాడతను. సాంబడి కాళ్ళూ, చేతులూ పక్షవాతం వచ్చి పడిపోయాయి.

అతన్ని చూసి సారథి హృదయం బాధగా అయింది.

"పాపం చేసిన వాళ్ళకు ప్రతిఫలం అనుభవించక తప్పదు మరి!? నిలువునా దగ్ధం చేసి ఉసురు పోసుకున్న ఆ నాటి ఆ ఘోరపాపం పీడించకుండా వదులుతుందా?

ఎండ కొంచెం కొంచెం వల్లబడుతోంది. సారథి కూర్చున్న గచ్చు మీదకు నీడ వచ్చింది. ఎంతో చల్లగా హాయిగా ఫీలయ్యాడు సారథి. అలోచన్లకు అంతరాయం కల్పిస్తూ టంగ్ టంగ్ మనిపించింది బడి గంట. బిలబిలమంటూ పరిగెత్తి కొచ్చే పసిపిల్లలు వాళ్ళ ముఖాల్లో ఏ పాపం పుణ్యాలు ఎరగని అమాయకత్వం, నిర్మలత్వం కనిపించాయి సారథికి. చీమిడి కారుతున్న ముక్కులతో పరిగెట్టే ఆ పసివాళ్ళను చూస్తూనే ద్రవించి పోయాడు సారథి.

"సాంబా! మన వూళ్ళోని బడిని తిరిగి బాగు చేశారా?!"

చిన్నతనంలో చదువుకున్న బడి విషయం ఇన్నేళ్ళ తర్వాత వాకబు చేస్తున్నాడు. ఎంత మార్పు!!

సారథి వేసిన ప్రశ్నకు సాంబణ్ణించి నిట్టూర్పు వచ్చింది బలంగా.

"ఏటి బాగుచేయడం? మీ చిన్నప్పుడు ఎలా గుండేదో ... అలాగే ఆ కాలిపోయిన గదులు మాత్రం మళ్ళీ లేపి కట్టేరు."

చెప్పడం ఆపి సారథిని చూశాడు సాంబడు.

తనకు అక్షరాల తొలిమెలుకువలు నేర్పిన ఆ బడిని చూడాలనిపించింది సారథికి.

'ఒక సారి చూడాలని ఉంది. చూద్దాం పద."

అంటూ అతని నేపు చూడకుండా బడి ఉన్న దిశగా అడుగులు వేశాడు సారథి.

మనిషి జీవితంలో ఏవైనా పవిత్ర క్షణాలు ఉంటాయి అవి అంటే, అవి చిన్నతనంలో బడిలో చదువుకునేటప్పుడే. కుళ్ళూ, కల్మషంలేని పసి హృదయాల దేవాలయం బడి. ఆ దేవాలయంలోని పసి మనస్సులు భగవంతుని దయకూ, ఆర్ద్రతకూ కరుణకూ నిదర్శనాలు.

బడిని చూస్తూనే ఎంతో బాధ కలిగింది సారథికి. కూలిపోయిన గోడలు, పిండి పిండిలా రాలిపోతున్న సున్నం పెచ్చులూ, వోపికలేక కూలి పోయేలా ఉండే స్తంభాలు. ఈ దేశంలో నూటికి తొంభై మందికి చదువు చెప్పుకోవడానికి ప్రత్యక్ష నిదర్శనాలుగా కనిపిస్తున్నాయి. చదువుల తల్లి దయనీయ స్థితికి అద్దం పట్టిన ఆ వాతావరణంలో మరి కాస్సేపు నిలవలేక పోయాడు.

"మా బతుకులన్నానే ఈ బడికూడా అయింది

బాబూ! ఈ బడికి ఎంతోమంది మేష్టర్లొచ్చారు. ఎంతోమంది వెళ్ళిపోయారు. కాని, ఆ ఆనందం మాష్టారు బాబు పోటి ఎవ్వరూ పేయరు. ఆరు వెళ్ళిపోయాక అసలు ఈ బడే వెలావెలా పోయింది.''

సాంబడి పలుకులతో సారధి మనస్సులో ఆనంధం మాష్టారు కదిలారు. జ్ఞాపకాల దొంతర అట్టడుగు నుంచి హృదయం ద్రవించేలా "సారథీ" అంటూ వెలుపలికి వచ్చారు. బలవంతంగా కళ్ళు మూసు కున్నాడు సారధి. మనోఫలకం మీద గతం కదిలింది.

* * * *

ఆనందం మాష్టారు ఆ బడికి ప్రధానోపాధ్యాయు నిగా వచ్చిం దగ్గిరి నుంచి బడి ఎంతో అభివృద్ధి చెందింది. నాలుగు గదు లుండే దల్లా ఆరు గదులు చేశారు. ఇద్దరు టీచర్లు నలుగు రయ్యారు.

ఆ బడిని ఆనుకునే రాయుడి పశువుల శాల ఉంది. రాయుడంటే ఆ వూళ్ళో తిరుగులేని మనిషి. ఆనందం మాష్టారికీ, రాయుడికి విడలేని స్నేహం. రాయుడి ఒక్కగానొక్క కొడుకు సారధి.

"రాయుడూ! అబ్బ! నీ కెందుకీ రాజకీయాలు?'' అనే పొరవ ఆనందం మాష్టారి దైతే—

"పంతులూ! ఈ పల్లెటూరు వాళ్ళు కిలాగే ఉండాలి. లేకపోతే మనల్ని ఖాతరే చెయ్యరు'' అనే ధైర్యం రాయుడిది.

స్నేహాన్ని పవిత్రంగా కాపాడుకునే శక్తి నూటికి ఏ పది మందికో ఉంటుందనుకో వచ్చు. మాష్టారి స్నేహతుషారంలో ఎంతో కాలం హాయిగా గడపలేకపోయాడు రాయుడు. కుండెడు పాలలో చుక్క విషం చిందిస్తే మొత్తం విషమయం అవు తుంది. రాయుడి, ఆనందం మాష్టారి స్నేహ బంధంలో విషం చిందనే చిందింది. తరతరాలుగా వస్తున్న దర్పం, దౌర్జన్యం రాయుడిలో ఏ మూలో అంతవరకూ దాక్కుని ఇక ఆగలేక బయటకు వచ్చే శాయి.

ఆ రోజు రాయుడికి వెంకన్న మీద కోపం వచ్చింది. వెంకన్న కుటుంబం మీద కోపం వచ్చింది. చెప్పాల్సి వస్తే అసలు వెంకన్న వంశం మీదే కోపం వచ్చింది. ఇంతకీ వెంకన్న రాయుడి పొలంలో పాలెకాపు. రాయుడు ఎడం చేత్తో విసిరేసిన ఎంగిలి మెతుకులు ఏరుకునేందుకుకూడా తటపటాయించాల్సిన వాడు. అలాటి వాడు రాయుడి పొలంలో దొంగతనం చేస్తే ఫలితం! వెంకన్న కూలి పని పోయింది. ఆ తరవాత వెంకన్నబాబుదున్నుకున్న ఆరెకరాలతోటలాక్కోబడింది. ఆ తరవాత్తరవాత వెంకన్న చెల్లెలు కాపరం చేస్తున్న మాకాలు ఇల్లూ పోయింది. వెంకన్నకు దిక్కు తోచలేదు.

ఏ దిక్కు వెళ్దామన్నా అంతం లేని ఈ ప్రపంచంలా ఆసరా లేదు. రాయుడిలో పేచీకి దిగే వాడసలు ఈ భూమిమీద లేనేలేడని అనేవారు. ఇక వెంకన్న తిన్నగా ఆనందం మాష్టార్ని ఆశ్రయించాడు. కాళ్ళుపట్టు కున్నాడు. బావురుమన్నాడు. మాష్టారు వాణ్ణి ముందు కసిరారు. ఆ తర్వాడి జాలి పడ్డారు. "నే చెబుతాను ఏడవకుండా వూరుకో ముందు.'' అన్నారు.

రాయుడితో కదిపారు వెంకన్న విషయం. రాయుడు దెబ్బతిన్న పక్షిలా గిలగిలామన్నాడు.

"మాష్టారూ! ఆ వెంకన్న గాడో ఎదవ. ఆణ్ణి నువ్వు వెనవేసుకు రావడం నాకు నచ్చలేదు.'' విరాకు పడ్డాడు రాయుడు.'

మాష్టారు తమాయించుకున్నాక అన్నారు.

'రాయుడూ! పిచ్చికల మీద బ్రహ్మాస్త్రాలు వదులుతున్నావు. పాపం, అమాయకుల మీద ఎందు కంత బల ప్రయోగం చెప్పు? కాస్త మందలించి, బుద్ధి చెపితే తీరిపోతుంది. పోనిద్దూ ఈ సరికి వాణ్ణి క్షమించకూడదూ?''

చెప్పి చూశారు.

రాయుడికి మాష్టారి మీద కోపం రేగింది.

"పంతులూ! ఏటిది? ఎంకన్న యిసయంలో నీ రాయబారం ఎందుకు సెప్పు మీ? కొంపదీసి ఈ దొంగతనంలో నీకు భాగం ఇచ్చాడేట?'' చురుగ్గా అన్నాడు రాయుడు.

అంతే!

మాష్టారి గుండెల్ని కత్తితో పీల్చినట్లయింది.

"రాయుడూ! నీకు నా మీద నున్న అభిమానం

అగ్నిలో ఆజ్యం పోసి ఆ సెగలో తనివి తీరా ఆనందించాలని చూశారు రాయుడికి వూళ్ళోని డబ్బున్న బంధువులు.


* * * *

"సారథీ!''

పక్క కుర్రాడితో ఏదో బాతాకానీ కొడుతున్న సారధికి ఆ పిలుపు వినిపించింది. భయంగా చూశారు మాష్టారు వేపు.

"నిన్న చెప్పిన పాటం చెప్పు?'' పుస్తకన్ని తెరిచి పాటం చూస్తూ అన్నారు మాష్టారు.

సారధి అసలు చదివితే కదా? ఒప్పచెప్పడానికి! ఆనందం మాష్టార్ని అలా కోపంతో ఉండగా ఎన్నడూ చూడలేదు. దుఃఖం ముంచు కొచ్చింది. ఏడుపు లంకించుకున్నాడు. ఈలోగా ఏదో పని మీద పశువుల శాలలోంచి స్కూల్లోకి చూస్తున్న సాంబడి కంట పడింది సంఘటన. తిన్నగా వచ్చి సారధిని అడిగాడు. వెక్కి వెక్కి ఏడుస్తూ సారధి చెప్పిందంతా ఒక్క అక్షరం పొల్లుపోకుండా రాయుడికి చేరిపోయింది



ఫోటో: — కె. ప్రేమ్‌నాథ్

## వరుస

అర్థం అయింది. వెంకన్న ఒక అమాయకుడు. పైగా వాడా దొంగతనం చేసుంటాడని నమ్మలేము. నీ వంటి పెద్దవాడు అలాటి వాటిమీద గట్టిగా కక్ష్యరచేస్తే మాడిపోతాడని కనికరించ మన్నాను తప్ప ఏ భాగమూ నేను పుచ్చుకోలేదు. మంచిని పెంచుకునే స్నేహం, ఆప్యాయత కరువైనప్పుడు ఆ స్నేహానికి విలువ లేదు. నీ ఇష్టం వచ్చినట్లు చెయి. కాని నీ ధన బలంతో ఒక నిండు జీవిని కష్టాల పాలు చేసి ఆనందించకు'' అంటూ చరచరా కదిలి పోయారు మాష్టారు.

రాయుడి గుండెలు భగ్గుమన్నాయి. కానీకి పనికిరాని బడి పంతులు తన నింత అవమానిస్తాడా? అనుకున్నాడు.

"ఇదంతా మీ రిచ్చిన లోకువేనండి. అతన్ని నెత్తి మీద నెక్కించుకుని స్నేహం అంటూ వూరే గారు. మీ ఆస్తీ, అంతస్తూ మరిచిపోయి వాడితో మసిలారు. కాళ్ళ కింద చెప్పు లాగ పడి ఉండాలిసిన వాణ్ణి నెత్తి మీద కూచో పెట్టుకున్నారు.''

సాయంత్రం.

ధనబలం ముందు ఏ బలమైనా తలొంచాల్సిందే నన్న విషయం బాగ జీర్ణించుకున్న వాడు రాయుడు.


ఆనందం మాష్టారికి పొగ రెక్కువైనందుకు మండిపోయాడు.

ఎలా అణచాలో పథకం వేయసాగాడు.

బడిని ఆనుకుని, బడిలో ఒక భాగంగానే ఒక గదిలో, భార్య బిడ్డలతో ఉంటున్నారు మాష్టారు. అతి నిరాడంబరంగా, ఎంతో ఆదర్శంగా బతిగే ఆ భర్తను మూడు పూటలా కొలుచుకునే ఇల్లాలు ఆయన భార్య.

పంతులి పొగ రణచాలనే ధ్యేయం రాయుడిలో నిమిష నిమిషానికీ విజృంభించింది.

మనిషి మనిషిగా ఉన్నంత సేపూ, అతని ఆలోచనలు అతని ప్రతి కదలికా ఒక రీతిలో ఉంటాయి. కాని, మనిషి పశువుగా మారడానికి ఉద్యుక్తుడవుతున్నప్పుడు అతని మెదడులో పుట్టే వికృత భావాలు పిశాచాల్లా పీడించి అతనా మనిని చేసి వరకూ




నిద్ర పోనీవు.

రాయుడిలో వికృత భావాల పిశాచాలు తిరగ పాగాయి. ఆ పిశాచాలు ఆనందం మాస్టార్ని కబళించా లని చూశాయి.

రాత్రి పది గంటలు. కబురు పెట్టిన సాంబడు ఎంతకూ రాకపోయేసరికి చిందులు తొక్కుతూ సాగాడు రాయుడు. మరో పది నిమిషాల్లో వచ్చిన సాంబడితో కలిసి లోపలికి పోయి గుస గుస లాడాడు. ఒక అరగంట గడిచాక బయటి కొచ్చిన సాంబడు తిన్నగా వూరు చివరి సారాబట్టీ దగ్గర నాలుగు గ్లాసులు సారా పట్టించేసి పశువులశాల చేరాడు. పశువుల్ని బయటకు తోలేశాడు. అగ్గిపెట్టె తీసి నిప్పంటించేశాడు.

ఎందరో పసి పిల్లల విద్యాలయం అది. భావిలో ఇంకెందరికో విద్యా గంధాన్ని పూయవలసిన ఆవశ్యకత ఉన్నది. అర గంట వ్యవధిలో రాయుడి పశువులశాల, ఆ తరవాత బడి, దానినే అనుకుని కాపరం ఉంటున్న మాస్టారిల్లు పూర్తిగా భస్మం అయిపోయాయి.

ఆనందం మాస్టారు విలవిల్లాడి పోయారు. కడుపులోని పేగుల్ని బయటకు లాగి కాల్చేసినట్లు బాధ ననుభవించా రాయన.

"బడి తగలబడి పోయిందానికి చాల బాధగా ఉందయ్యా పంతులూ! ఏ ఎధవ ఈ పని సేశాడో కాని గొప్ప గోరం జరిగిందిలే. ఇంతకీ ఎవరి మీదన్నా అనుమానం గిట్టా ఉందా నీకు?"

బజారు అరుగుపైన కూర్చున్న రాయుడు పక్క నించున్న మాస్టార్ని చూస్తూ అన్నాడు.

మాస్టారు రాయుడి వేపు చూసి పెదాల విడి విడకుండా చిన్న నవ్వు నవ్వారు. రాయుడి పక్కనే ఉన్న సారథి మాస్టార్ని చూస్తున్నాడు దీర్ఘంగా. మాస్టారి కళ్ళల్లో లీలగా కదలాడే కన్నీళ్ళు చూసి ఆ పసి మనసు మూగవోయింది. లీలగా రాత్రి తన తండ్రికీ, సాంబడికీ జరిగిన సంభాషణ గుర్తు కొస్తోందికూడా. నిజాన్ని చెప్పడం రాలేదు. ఆవేదన కలుగుతూంది.

నవ్వు వెలిగించుకున్నాక మళ్ళీ అన్నాడు రాయుడు

"మాస్టారూ! నీకు ఎవరి మీదా అనుమానం లేదు కాబోలు. కాని ఆ ఎదవ లేడూ? ఆ ఎంకన్న సేసుంటాడీ ఎదవ పని. నా మీద కోపంతో అదే పశువులశాలకి నిప్పెట్టేసినాడా ఎదవ. అది అలా బడికి పాకేసి కాల్చేసుకుంటాది."

ఆనందం మాస్టారు హృదయం భగ్గుమంది.

"రాయుడూ! పాపం, అన్నం పున్నెం తెలీని ఆ వెంకన్నని ఇంకా ఎందుకు ఆడి పోసుకుంటావు? పవిత్ర దేవాలయం వంటి బడికి నిప్పు పెట్టి చలి కాచుకునే దౌర్భాగ్యుడు కాడు వాడు.

అయినా నీ పశువుల శాల నుంచే నిప్పంటు కున్నదని నీకు బాగా తెలిసిందే? ఇక ఎవ రీ పనికి పూనుకున్నారో అదీ నీకే తెలియాలి" అని అక్కణ్ణించి విసురుగా కదిలారు.

రాయుడి గుండె అదిరి పోయా యా మాటలకు.

తేరుకుని చూసేలోగా మాస్టారు కనిపించ లేదు. కోపంతో పళ్ళు పటపట లాడించాడు.

* * *

రాజకీయాలనేవి ఈ భూమి పుట్టిం దగ్గిరి నుంచి మొదలయ్యా యని అంటుంటారు. అందుచేతే ఈ నాడె కాదు, పాతికేళ్ళ కిందట, వందేళ్ళ క్రితం వరకూకూడా రాజకీయాలు బలంగానే ఉన్నాయి. స్కూలుకి తిరిగి కమ్మ వేయించి బాగు చేయించాలని ఎంతో ప్రయత్నించినా రాజకీయాలు తగులుతూనే ఉన్నాయి అడ్డంగా. బడి విషయం రాస్తూ, పని చేయక పోవడం వల్ల పిల్లలకు ఎంత నష్టం కలుగు తుందో పై అధికార్లకు వివరంగా రాసుకున్నారు మాస్టారు.

పట్టించుకునే నాథుడేడీ?

రాయుడి కోపం తారస్థాయి నందుకుంది. తన పనులు సంప్రదించకుండగనే మాస్టారు కార్యక్రమాలు మొదలు పెడుతున్నందుకు మనసులో కుత కుత లాడిపోయాడు. రెండు రోజులు తీరిక చూసుకుని పట్నం వెళ్ళొచ్చాడు. వారం రోజుల్లో ఎక్కడో దూరంగా పోస్ట్ చేస్తూ ఆనందం మాస్టారికి ట్రాన్స్ఫర్ అయింది.

"రాయుడూ! నీ మనస్సు సంతోషంగాఉందనుకుం టాను. పిచ్చుక మీద బ్రహ్మాస్త్రం ఉపయోగించ వద్దని చెప్పిన పాపానికి నా మీద కత్తి నూరావు. నన్ను ఏమీ చేయలేకపోగా, చదువుకుని విజ్ఞాన వంతులుగా భావి భారత ఉత్తమ పౌరులుగా పెరగాల్సిన పిల్లలకు అన్యాయమే చేశావు. నేను వెళ్ళి పోతున్నాను. నువ్వు డబ్బున్న మహారాజువి. పలుకుబడితో ఏమైనా చేయగల ఎత్తుకి ఎదిగి పోయి ఉన్నావు. ఏ పలుకుబడి నుపయోగించి నన్ను ట్రాన్స్ఫర్ చేయించావో, అదే పలుకుబడి ఉపయోగించి ఆ బడిని బాగ చేయించు. అర్ధాంతరంగా ఆగిపోయిన పిల్లల భవిష్యత్తును తీర్చి దిద్దు. శలవ్!"

మాస్టారు వెళుతూ వెళుతూ రాయుడితో అన్న మాటలు సారథి విన్నాడు. నిజం తెలిసీ మాస్టారికి చెప్పలేకపోయినందుకు కుమిలి పోయిం దా పసి హృదయం.

* * * *

గతంలోంచి వర్తమానం లోకి వచ్చాడు సారథి. ముసలి సాంబడు ఎదురుగా ఉన్నాడు.

"సాంబా! ఒక విషయం అడుగుతాను చెబుతావా?

"అడుగు బాబూ! తప్పక చెబుతాను" అన్నాడు వాడు.

"ఆ రోజు పశువుల శాలకు నిప్పంటించి కాల్చిందీ, దాంతరవాత బడిని తగల పెట్టిందీ నువ్వు కదూ!'.

ఆ ప్రశ్నతో సాంబడి ముఖం వివర్ణమైంది'

"నిజం బాబూ! నేనేతగల పెట్టేను. ఇరవై ఏళ్ళు గడిసిపోయినా ఆ రాత్రి నేను సేసిన ఆ పాపం నా కింకా గురుతుంది. తాగిన నిసాలో ఏం చేస్తున్నానో తెలీకుండా పాపం మూట కట్టుకున్నాను. కాని, ఆ పాపం నన్ను తినేసింది బాబూ! నా ఆడది, నా కొడుకూ ఒకేసారి జబ్బు సేసి సచ్చిపోనారు."

సారథికి నోటంట మాటలు రావడం లేదు. కన్నీళ్ళు తుడుచుకుని అన్నాడు.

"చూడు సాంబా! ప్రస్తుతం బడికి మాష్టా రెవరు? వారి దగ్గరకు నన్ను తీసుకుని పోగలవా?"

ఎందు కన్నట్లు చూశాడు సాంబడు.

"నా తండ్రి చేసిన ఆ పాపానికి నేను పరిహారం చెల్లించ దలుచుకున్నాను. అలా చేయకుంటే నాకు మనశ్శాంతి ఉండదు. జరిగిన విషయాన్ని తెలిసీ నోరు మూసుకుని వూరుకున్న నేనూ ఒక విధంగా ఈ పాపంలో భాగస్తున్నే."

సారథి పలుకులు నమ్మలేనట్లుగా చూశాడు సాంబడు.

"అవును సాంబా! నా నిశ్చయం ఇక మారదు. ఈ బడిని బాగు చేయించి పాపం తొలగించుకోక తప్పదు. మరో విషయం. ఇరవై సంవత్సరాలనాటి ఆ ఘటన వల్ల ఎంతమంది పసిపిల్లలు విద్యాదేవి అనుగ్రహం కోల్పోయి నారో వూహించుకుంటేనే భయం వేస్తూంది. వారికి జరిగిన అన్యాయం, వారి భావికి జరిగిన నష్టం పూడ్చలేనిది.

నాన్నగారు పోయాక ఆస్తి, ఇల్లూ అమ్మగా వచ్చిన డబ్బులో ఇంకా ఒక పదిహేను వేల రూపాయలు బాంకులో మిగిలి ఉంది. ఆ డబ్బుతో ఈ 'శిథిలా లయాన్ని' బాగు చేయిస్తాను."

సారథి ఆవేశంగా అంటున్న ఆ మాటలతో సాంబడి కళ్ళల్లోంచి జలజలా రాలి పడిన ఆనంద భాష్పాలు అప్పుడే వెలిగిన నిధి దీపం వెలుగుల మంచి ముత్యాల్లా ప్రకాశించాయి. ☆